# నాస్తికత్వం అభివృద్ధి చరిత్ర



లవణం

# 1. మానవుడు – దైవభావము

సాధారణంగా ఈ చరాచర ప్రకృతి, మనం చూసేది, అర్థం చేసుకునేది అంతా కూడా దైవసృష్టి అని అనుకుంటారు. సృష్టిని సృష్టించుటకు దైవం ఉండాలనుకుంటే ఆ దైవాన్ని సృష్టించుటకు కూడా మరొకరు ఉండాలిగదా. దైవాన్ని మనమే సృష్టించాము. దైవాన్ని సృష్టించింది మానవుడు. దైవం మానవుని ఊహాలోకపు సృష్టి. అది ఒక భావము మాత్రమే. యదార్థానికి దైవమంటూ ఏమీ లేదు. అందుకే దైవాన్ని ఎవరూ నిరూపించలేకపోతున్నారు. దైవం యదార్థం కాదుకనుకనే ఊహించే మానవుడు దైవం అర్థాన్ని కూడా మార్చుకుంటూ ఊహించుకుంటున్నాడు.

"దేవుడు కనుక లేకపోతే నేను దేవుని సృష్టిస్తాను" అని అన్నాడు ఒక తత్వవేత్త. దీని అర్థం దేవుని ఉనికి యదార్థమని కాదు. దైవభావం అవసరం తనకు ఉన్నప్పుడు ఒక అబద్ధాన్ని, ఒక ఊహను మానవుడు సృష్టించుకోగలడు. ఈ విధంగా దైవభావానికి మానవుడే కర్త.

"ఒక ఎద్దు కనుక దేవుని గురించి ఆలోచిస్తే ఆ దేవునికి రెండు కొమ్ములు ఉంటాయి" అని మరొక తత్వవేత్త అన్నారు. అంటే మానవుడు దేవుని ఊహించబట్టి తన రూపంలో ఊహించాడు. తన గుణాలు, తన అవసరాలు, తన ఉద్రేకాలు, తన వ్యవస్థ ఇవన్నీ దేవునికి ఆపాదించాడు. ఒక ఎద్దు కనుక దేవుని ఊహిస్తే ఆ ఎద్దు తననుబట్టి దేవుని ఊహించుకుంటుంది.

ఇలా దైవం మానవుని ఊహ మాత్రమేనని మనం అర్థం చేసుకొన్నప్పుడు దైవభావం పుట్టుక, పరిణామము, చరిత్రకూడా మనం అర్థం చేసుకోవచ్చు. దైవభావం మానవుని అజ్ఞానము, భయం నుంచి జనించిందనడం సమంజసంగా ఉంటుంది.

## ఆదిమ మానవుని భయం

ఆదిమ మానవుడు తనచుట్టూ ఉండే పరిసరాలను ఎలా అర్థం చేసుకోవాలో తెలుసుకోలేకపోయాడు. ఆ రోజుల్లో పనిముట్లుకూడా లేవు. చరిత్రకు పూర్వపు యుగమది. మానవ జ్ఞానానికి అంధకారయుగమది. చెట్లక్రింద, గుహల్లోనూ జంతువుల వలె సంచరిస్తూ ఉండేవాడు. ఆకులు, పండ్లు కాయలు, దుంపలు తిని జీవిస్తూండేవాడు. లేళ్ళమందవలె, ఏనుగుల గుంపువలె, చీమల బారువలె సమూహాలుగా ఉన్నప్పటికీ ప్రకృతిని జయించలేక దానికి లోబడిపోయేవాడు. వర్షానికి తడిసి, ఎండకు ఎండి, ఇతర జంతువులకు ఆహారమై క్షీణిస్తూ ఉండేవాడు. మెరుపు మెరిస్తే భయం, ఉరుము ఉరిమితే భయం. పిడుగుశబ్దం వినపడితే భయం. గాలి తీవ్రంగావీస్తే భయం. వర్షంజోరుగాకురిస్తే భయం. కొండలమీద నుంచి ఉరకలు వేస్తూ, పరుగులుతీస్తూ ప్రవహిస్తూవచ్చే నీటిని చూస్తే భయం. గాలి తాకిడికి ఫెళఫెళా విరిగిపోతూ నెలకూలే చెట్లనుచూస్తే భయం. కలరా, మశూచివంటి జబ్బు ఏదైనావచ్చి టపటపా జనం రాలిపోతూవుంటే భయం.

## మత పెద్దలు – మంత్ర విద్యలు

ఏదైనా ఒక పనిచేసేముందు దానికి సంబంధించి తనకు ఏమీ తెలియదుగనుక తెలియనిది తెలుసుకోవాలనే తాపత్రయం మానవునిలో యెక్కువగా వుంటుంది. దీనివల్ల తమ మత పెద్దని అడిగి తెలుసుకోడానికి ప్రయత్నించేవారు. అప్పటికే మత పెద్దని అందరూ పెద్దగా అంగీకరించడంచేత, దేవతలను గురించి మత పెద్దకు ఎక్కువ తెలుసునని అందరూ భావించడంచేత, మత పెద్దను దైవాంశ సంభూతుడుగా స్వీకరించటంచేత మత పెద్దను సంప్రదించటం అలవాటుగా మారింది. అలవాటు ఆచారమైంది. తనను అందరూ సంప్రదిస్తున్నారు గనుక వివిధ విషయాలు తెలుసుకొని వారికి చెప్పటం తనకర్తవ్యంగా భావించాడు. ప్రపంచమంతా శక్తులు నిండి ఉన్నాయి గనుక అవి మానవులకు అతీతమైన శక్తులు గనుక ఆయాశక్తుల ద్వారా తాను సమాచారాలను సేకరించగలుగుతున్నానని భావించాడు. ఆయాశక్తులను తనవశములోనికి తెచ్చుకొనుటకు కర్మకాండను సృష్టించుకొన్నాడు. ఈ విధముగా దైవాంశ సంభూతులగు మత పెద్దలు మహిమలు జరుపగలరని, శక్తులను వశపరచుకొగలరని జనం నమ్మేవారు.

ఈ విధంగా ఆదిమమానవుల మతం శక్తులతోను, మహిమలతోనూ నిండింది. ఈ మహిమలు ఎవరు ఎన్ని ఎక్కువ చేయించి చూపగలిగితే వారు అంత గొప్ప మత పెద్దగా పరిగణింపబడ్డారు. ఈ శక్తులను ఆహ్వానించుటకు, తాము కృషిజరుపుతున్నట్లు ప్రజలకు తెలియుటకుగాను సాంకేతిక శబ్దాలు, పదజాల పఠనం అవసరమైంది. అవే మంత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ సాంకేతిక పదజాలాన్ని అంతకంతకు అభివృద్ధి కూడా చేశారు. ఇవన్నీ నేర్చుకున్న వారిని చూచి ప్రజలు భయపడేవారు కూడా ఆదిమ మానవ సమాజంలో, ఇప్పటికీ ఆఫ్రికా, దక్షిణ అమెరికా వంటి అడవి జాతులున్న ప్రాంతాల్లో యిటువంటి పరిస్థితులున్నాయి. మంత్రగాళ్ళూ, మంత్రకత్తెలూ తమ విద్యలను వంశపారంపర్యంగా నేర్పి వీటిలో మరింతగా నిష్ణాతులుగాచేశారు. కనికట్టు, చేతబడి, భూతవైద్యం, అంజనం. చిల్లంగి మొదలైనవన్నీ మాంత్రిక విద్యలుగా వ్యాప్తిచెందాయి.

యదార్థానికి ఇవన్నీ హస్త లాఘవ విద్యలు మాత్రమే. చూపరులకన్నుగప్పి గారడీ వాడు మోసంచేసినట్లే వీరుచేస్తారు. కాని గారడీ విద్యను మానవుడు చేస్తున్న కళగా అర్థం చేసుకోవడంచేత, అందులో కుతూహలు ఆసక్తి వుంటాయిగాని మౌఢ్యం వుండదు. కాని కనికట్టు, అంజనము, చిల్లంగి, భూతవైద్యమూ మొదలైనవాటికి మానవాతీత శక్తులను ఆపాదించడంచేత అందులో కుతూహలముకంటే భయమూ, భక్తి, మౌఢ్యమూ యెక్కువ వుంటాయి. గారడీ చేసేవాడు తనవద్ద యేమీ అతీతశక్తులు లేవనీ తాను చేసేవన్నీ కేవలం మోసాలేనని, మ్యాజిక్ అంటే చూపరులను మోసగించే విద్యయని స్పష్టంగా చెబుతాడుగనుక గారడీవానిని చూచి మనం భయపడము. కానీ మహిమలు చేస్తున్నామనేవారు తాము చేస్తున్నది మోసమని అంగీకరించరు. తమ వద్ద మానవాతీతశక్తులు వున్నాయని వాటి ద్వారా మానవమాత్రులకు సాధ్యంకాని మహిమలు తాము చేయగలుగుతున్నామని, తమ యీశక్తులు దైవదత్తమని వారంటారు. అందుచేత సామాన్య ప్రజలు వీరిని

## లొల్లార్డ్ ఉద్యమం, జాన్ మస్ బలిదానం

14వ శతాబ్దంలో వేక్లిఫ్ అనే ఇంగ్లండు దేశస్తుడు పోప్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఇంగ్లండులో పెద్ద ఉద్యమం ప్రారంభించాడు. ఇంగ్లీషు మాట్లాడే ప్రాంతంలో బైబిలును లాటిన్ భాషలో వాడటం అర్థంలేదని ఇంగ్లీషు భాషలోనికి అనువాదం చేశాడు. భారతదేశంలో సంస్కృతంలాగా యూరప్‌లో లాటిన్ భాష ప్రజలమీద రుద్దబడింది. పోప్ లాటిన్ బాషలోని బైబిలునే ఉపయోగించడంతో బైబిలు మరోభాషలోనికి అనువాదం కాకూడదని; జనానికి అర్థం అయినా, కాకపోయినా లాటిన్ భాషనే ఉపయోగించాలని పోప్ ఆదేశం. వేక్లిఫ్ వంటివారు మతం సామాన్య ప్రజలకు అర్థం అగుటకుగాను బైబిలును ప్రాంతీయ బాషల్లోకి అనువదించాలని పట్టుబట్టారు. ఇది పోప్ అనుయాయూలకు గిట్టలేదు.

వేక్లిఫ్ నాయకత్వంలో ఆక్స్‌ఫర్డ్‌లోని కొంత మంది మేధావులు ఈ ఉద్యమానికి గట్టిపునాది వేశారు. ఇదే తర్వాత లోల్లార్డ్ ఉద్యమంగా యూరప్ అంతటా వ్యాపించింది. ఎర్రటి ముతకబట్టలు ధరించి అతి సాధారణ జీవితాన్ని గడిపే లొల్లార్డ్ సభ్యులు సామాన్య ప్రజలకు సన్నిహితులయ్యారు. బైబిలుకు వీరు తమ స్వంతభాష్యాలు చెప్పారు. పోప్ ఇచ్చిన వ్యాఖ్యానాలను నిరాకరించారు నెమ్మదిగా లొల్లార్డ్ ఉద్యమం బలం పుంజుకుంటూవుంటే పోప్ అనుయాయులలో కలవరం బయలుదేరింది. పోప్ ఏజెంట్లు లండన్ వీధులలో వేక్లిఫ్‌పై చాలా సార్లు అఘాయిత్యాలకు పూనుకున్నారు. కాని లండన్ జనసమూహాలు ప్రతీ సారి పోప్ ఏజెంట్లను తరుమగొట్టి వేక్లిఫ్ ప్రాణాలు రక్షించారు. 14వ శతాబద్దం చివరికి లొల్లార్డ్ ఉద్యమాన్ని ఇంగ్లండ్‌లో సగం జనాభా స్వీకరించింది.

లొల్లార్డ్ ఉద్యమంతో ప్రభావితమై బొహిమియాకు చెందిన జాన్ హప్ అనే అతను ప్రేగు ప్రాంతానికి ఈ ఉద్యమాన్ని విస్తరింపచేశారు. బొహీమియా అంతటా జాన్‌హస్ ప్రభావం చాలా విస్తరించడంతో మతాధికారులు మతవ్యతిరేకత ఆరోపణతో జాన్ హస్‌పై విచారణ జరిపి మరణదండన విధించారు. 1415లో జాన్ హస్‌ను ఇనుప స్థంబానికి కట్టి సజీవంగా దహనం చేశారు, పోప్ మతాధికారుల క్రూరత్వానికి అతి దారుణంగా బలియైపోయిన తొలి తిరుగుబాటుదారులలో జాన్ హస్ ఒకరు. జాన్ హస్ బలిదానం యూరప్‌లోని మేధావులను కదలించి వేసింది.

## ప్రొటెస్టాంటిజం

క్రైస్తవ మతంలో ఇంతవరకూ వచ్చిన వ్యతిరేక ఉద్యమాలు ఒక ఎత్తు. మార్టిన్ లూథర్ 15వ శతాబ్దంలో తీసుకువచ్చిన విప్లవం మరొక ఎత్తు. గ్నాస్టిక్స్, కెథారీలు, అల్‌బిగెన్‌షియన్స్, వాల్డెన్సియన్స్ పోప్‌ను సవాలు చేయడం ద్వారా తమ త్యాగాల ద్వారా, ఆదర్శమయమైన జీవితంద్వారా ఒక వాతావరణాన్ని సృష్టించారు. అందుచేత ఈ మత వ్యతిరేకతను తన అధికార వ్యతిరేకతను ఎదుర్కొనుటకు గాను పోప్

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Nastikatvam+Abhivruddhi+Charitra](http://kinige.com/book/Nastikatvam+Abhivruddhi+Charitra)**

* * *